బాలల

జూలై 2017

# చంద్రప్రభ

మాసపత్రిక

రూ. 20/-



## శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి

## అద్భుత సీరియల్ స్వర్ణసింహాసనం



# అవకాశం

– ప్రతాప్ వెంకట సుబ్బారాయుడు.

రాజాపురంలో నివశించే శ్వేతనందుడు తను చేసిన వ్యాపారాల్లో నష్టం రావడంతో చనిపోదామని అడవికి బయల్దేరాడు. దారిలో అతడికి సర్వానందుడు కనిపించాడు. సర్వానందుడు కూడా వ్యాపారంలో నష్టం రావడంతో చనిపోదామని నిర్ణయించుకుని అడవికి వెళుతున్నాడు.

ఇద్దరూ కలిసి అడవిలోకి ప్రవేశించే సరికి చీకటి పడబోతుంది. ఎలాగూ చనిపోవాలనుకున్నారు కాబట్టి ఏ మాత్రం భయం లేకుండా అలాగే సంచరించ సాగారు. కొద్దిసేపటి తర్వాత వారికి ముని ఆశ్రమం కనిపించింది. వాళ్ళిద్దరూ లోపలికి వెళ్ళి మునిని కలసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ముని వాళ్ళు చెప్పినదంతా సావధానంగా విని "ఇంత మాత్రానికే చనిపోదామనుకుంటున్నారా? మాకు నేను మేలు చేస్తాను ఇదిగో ఆనపవిత్తనాలు చెరొకటి తీసుకుని నాటండి. నాశక్తితో మొక్కమొలచి, ఏపుగా పెరిగి ఎన్నో ఆనపకాయలు కాస్తుంది.

అయితే వాటిలో ఒకటి మాత్రం బంగారంది ఉంటుంది. దానితో మీ బతుకు మారిపోతుంది". అని విత్తనాలు ఇచ్చి ఆశీర్వదించి పంపాడు.

ఇద్దరూ తమ తమ ఊళ్ళకు వెళ్ళి విత్తనాలు నాటుకున్నారు.

శ్వేతానందుడు విత్తనం మొలకెత్తింది. కాని మరీ ఏపుగా పెరగలేదు. పైగా కుక్క మూతి పిందెల్లాంటి కాయలే అన్నీను. ముని తనను మోసం చేశాడను కుని, సర్వానందుడు పరిస్థితి ఎలా ఉందో చూద్దామని అతని ఊరెళ్ళి కలిశాడు.

ఆశ్యర్యం సర్వానందుడు ఎంతో బాగుపడ్డాడు. పెద్ద బంగళాలో, నౌకర్లతో చాకర్లతో విలాసంగా గడుపుతున్నాడు.

తనకీ, సర్వానందుడికి ఒకే విత్తనాలు ఇచ్చినా వ్యత్యాసం ఎలా జరిగిందో అర్థం కావడం లేదని వాపోయాడు.

అప్పుడు సర్వానందుడు నవ్వుతూ "నువ్వన్నట్టు మనిద్దరికీ ఆ మహానుభావుడైన ముని ఒకే రకపు విత్తనాలు ఇచ్చాడు. బహుశా నువ్వు అని ఆయన మంత్రించి ఇచ్చాడు కదా అని భూమిలో నాటినప్పటి నుంచి పట్టించుకుని వుండవు. నేను మాత్రం విత్తనము నాటిన నాటినుంచి శ్రద్ధగా దాన్ని గమనిస్తూ కావలసిన వన్నీ అందిస్తు వచ్చాను. నేను గతంలో ఎంత జాగ్రత్తగా వ్యాపారం చేసినా నష్టం వచ్చింది. నాకు తెలిసి నువ్వు మాత్రం వ్యాపారం కూడా ఆజాగ్రత్తగా చేసి ఉంటావు అందుకే నష్టం వచ్చింది. ఆముని మనకు మళ్ళీ నిలదొక్కుకునే అవకాశం ఇచ్చినా ఉపయోగించుకోలేక పోయావు". అన్నాడు.

తన దురదృష్టానికి, నిర్లక్ష్య వైఖరికీ సిగ్గుపడుతూ ఇనిమిషంనుంచన్నా తను మారాలి అనుకుని ఇంటిదారిపట్టాడు.